స్వస్థతా పరిచర్య ఆరాధనాక్రమము

ఆదివారము,11 ఫిబ్రవరి 2018

**ముఖ్యాంశము "శ్రమలయందు నిరీక్షణ"**

**1) ఆరాధనకు పిలుపు:-**

నా శ్రమలో నేను యెహోవాకు మొఱ్ఱపెట్టితిని. నాదేవునికి ప్రార్థన చేసితిని. ఆయన తన ఆలయములో ఆలకించి నా ప్రార్థన నంగీకరించెను. నా మొఱ్ఱ ఆయన సన్నిధిని చేరి ఆయన చెవుల జొచ్చెను. నేను బాధపడిన వాడనై వ్యాకులపడుచున్నాను. దేవా నీరక్షణ నన్ను ఉద్ధరించును గాక కీర్తనలతో నేను దేవుని నామమును స్తుతించెదను. కృతజ్ఞతాస్తుతులతో నేనాయనను ఘనపరచెదను. కీర్తన 18 : 6 & కీర్తన 69 : 29 - 30.

**2) స్వాగతము :-**

ఈనాటి స్వస్థతాపరిచర్య ఆదివారపు ఆరాధనకై మిమ్ములనందరిని మన ప్రభువును రక్షకుడునైన యేసు నామమున ఆహ్వానించుచున్నాము. నష్టములు,దుఃఖములు,కలతలు,విచారము,వేదనలతో సంపూర్తిగా నిండిపోయిన ఈ కల్లోలిత లోకములో మనలను మన రక్షకుడైన యేసు ప్రభువు కాపాడుచూ, ఈ స్వస్థతా మహోత్సవమును జరుపుకొనుటకు, జ్ఞాపకము చేసికొనుటకు ఈదినమును ప్రత్యేకపరచి మనకు దయచేసినందుకు దేవునికి వందనములు.

**3) ప్రారంభ ప్రార్థన/ ధ్యానాంశ ప్రార్థన :-**

మాజీవనాధారమైన ఓ సర్వశక్తిగల దేవా, మా బలహీనతలయందు నీవే మా శక్తిమంతుడవని తెలియ పరచుటకై ఈ ప్రత్యేక సమయమును మాకు అనుగ్రహించినందులకై మీకు మాకృతజ్ఞతలు.నీ ప్రసన్నతను మాకు బహుమానముగా ఇచ్చుటద్వారా అలసిసొలసిపోయిన మాఆత్మలకు స్వస్థతను చేకూర్చుతున్నందుకు వందనములు.మేము ఇరుకులలో ఇబ్బందులలో యున్నపుడు మామనస్సులను మాదేహములను మీరుతాకి బలపరచుమని నిన్ను వేడుకుంటున్నాము. దేవా, నీ శాశ్వత ప్రేమ నిరంతము నిలుచునది కాబట్టి దయతో మమ్మును విడువక, యెడబాయక నడిపించుము యెడతెగని నీదయతో మమ్మును నింపి,నీ నిత్య జీవజలమును పొందుతున్న వారమై తిరిగి దాహముగొనని స్థాయిలో వుంచి దీవించుము. మా జీవితములలోని ప్రతి క్షణము నీవు దయచేయు ఆరోగ్యము, స్వస్థత మరియు సమృద్ధిని మేము అనుభవించునట్లు మాబలహీనమైన చేతులను బలపరచి మమ్మును పోషింపచేయుమని వేడుకొనుచున్నాము. దేవా నీదేహమైయున్న మమ్ములనందరినీ మీఆత్మచేత తెప్పరిల్లచేసి,మాజీవితంలోఅన్నివేళయందు మాకుఎదురయ్యే సవాలులను దీటుగా ఎదుర్కొని క్లిష్టపరిస్థితులలో సయితము దృఢముగా నిలుచుండునట్లు అనుగ్రహించుము అని యేసునామమందు ప్రార్థించుచున్నాము. తండ్రీ, ఆమెన్.

**4) ప్రారంభ కీర్తన:-**

**5) అపోస్తలుల విశ్వాస సూత్రము/నైసియా విశ్వాస సూత్రము/ పాపపు ఒప్పుకోలు (ఆరాధన క్రమము ననుసరించి)**

**6) బైబిలు పఠనములు :-**

| | | |
|---|---|---|
| మొదటిపాఠము | కీర్తనలు | 116: 1-19 |
| రెండవ పాఠము | రోమీయులకు | 8:18-30 |
| మూడవ పాఠము | మత్తయి | 6:25-34. |

**7) స్వస్థతా పరిచర్య పరిచయము:-**

యేసుక్రీస్తు యొక్క "స్వస్థతా పరిచర్యకరుణతో కూడిన క్రీస్తు అక్కర" పై ఆధారపడియున్నది. యేసు భూమి మీద మానవునిగా జీవించినప్పుడే ప్రారంభించిన పరిచర్యలు,ప్రబోధములు మరియు స్వస్థత పరిచర్యలను కొనసాగించుటకుతన కృపచేత మనలను ఆహ్వానిస్తున్నారు.ఆయన జీవితము,ఆయన పని మనకు మార్గదర్శకాలుగా ఉన్నవి. మనలో ప్రతి ఒక్కరు సమృద్ధియైన జీవమును కలిగి యుండాలన్నదే ఆయన కోరికయైయున్నది. కనుక స్వస్థత అనునది వివిధకోణములు కలిగియున్నది.ఆత్మీయ,మానసిక,భౌతిక,ఉద్వేగ మరియు సాంఘిక సంబంధమైనది. ప్రతి విధమైన స్వస్థతకు ఆద్యంతము, నేటి వరకు మన ప్రభువును మరియు రక్షకుడైన యేసుక్రీస్తే మూలాధారమైయున్నాడు.

మన భారత దేశమందు స్వస్థతాపరిచర్య 1905 లో మెడికల్ మిషనరి అసోసియేషన్ ఆఫ్ ఇండియా (MMA ) అనెడి మిషనరీల సమూహముచే ప్రారంభించబడెను. తదుపరి 1926 లో అదే " క్రిస్టియన్ మెడికల్ అసోసియేషన్ ఆప్ ఇండియా"( CMAI) గా పేరు మార్చబడినది. నేడు CMAI ఆధ్వర్యమందు 300 క్రిస్టియన్ మిషెన్ ఆసుపత్రులు మరియు రెండు ప్రతిష్ఠాత్మక మెడికల్ కళాశాలలు లూధియానా మరియు వెల్లూరు పట్టణములందు నిర్వహించబడుచున్నవి. అలాగే దాదాపు 10,000 లకు పైగా క్రైస్తవ వైద్య సేవకులు CMAI లో అనుబంధమై స్వస్థతా పరిచర్యలో సేవలందిస్తున్నారు. CMAI అంతకంతకు బలాభివృద్ధి పొందుచూ మన దేశమునందు వివిధరకముల ఆరోగ్య అక్కరలను తీర్చుచున్నది.CMAI సభ్యులు కుష్టు, క్షయ, మలేరియా మరియు HIV / AIDS లాంటి వ్యాధులకు సంబంధించిన ప్రాథమిక పరిశోధనలు నిర్వహించినవారు. CMAI యొక్క లక్ష్యము ఏదనగా మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు యొక్క ప్రేమ మరియు ఆయన ఆజ్ఞానుసారముగా క్రైస్తవ సంఘముల యొక్క పరిచర్యలలో భాగమైన స్వస్థతా పరిచర్య యందు తోడ్పాటునందించి, ఆరోగ్యకరమైన సమాజమును నిర్మిస్తూ, సంఘమునకు దోహదము చేయుటయైయున్నది.

**8) <u>ప్రసంగ సంగ్రహము - సూచిక :-</u>**

ముఖ్యాంశము - 'శ్రమలయందు నిరీక్షణ'

"ఆకాశపక్షులను చూడుడి; అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు: అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు; మీరు వాటికంటె బహు శ్రేష్ఠులు కారా?

మీలో నెవడు చింతించుట వలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు? మత్తయి 6: 26-27.

**పరిచయము :-**

ఎందుకు జీవితములో శ్రమలు , విచారములు? కారణము మన భయములా మరియు అత్యాశలా? లేక అలాంటి స్థితిలో ఉండడానికే దేవుడు మనలను చేసినాడా?మనము పడద్రోయబడిన స్థితిలో శాపమునకులోనైన ప్రపంచములో జీవిస్తున్నాము. సరిగ్గా ఆస్థితి నుండే మన శ్రమలు ప్రారంభమయినవి. అయితే వీటికి అంతము ఎక్కడ ? శ్రేష్ఠ మయిన రీతిగా వీటి అంతము మనం క్రీస్తునందు ఉంచిన విశ్వాసము మరియు ఆయనతో మనకున్న అనుభంద ములోనే ఇమిడియున్నది.

"శ్రమలు" లేదా "విచారములు"అన్నవి మౌలికంగా మనము అన్ని సమయములలో ఎలాగు క్రీస్తుపై ఆధారపడుతూ, దేవునికి సమీపముగా, సన్నిహితముగా ఏలాగు బ్రతుకగలమో ఆలోచింపజేయగలవు.

## నిరాశ మరియు నిస్పృహ

- ఈ లోకమందలి అన్ని రకములైన జీవితములు అశాశ్వతములు.
- మనుగడ మరియు భయపడుట.
- ఘన స్థానముల కొరకై ఉద్దేశము
- నష్టము మరియు నిరాశపూరితమయిన నైపుణ్యములు
- మార్పుల అవగాహనాలోపము మరియు నూతన నిరీక్షణ లేకపోవడము.

## • నిరుత్సాహము మరియు ఓటమి.

- ఎడతెగని అపజయముల వలన అలసిపోవడము
- భ్రమలను వెంబడించి నిరాశను పొందుట.
- స్థిరమైన ప్రగతిని సాధించలేకపోవడము
- జీవితమును సాగించలేక విరమించుకోవడము
- వ్యతిరేకమైన బలమును కూర్చుకోవడము
- నిరీక్షణ కోల్పోవడము మరియు నిరాసక్త జీవితము

## • క్రీస్తుపై ఆధారపడుట నిరీక్షణను కలిగించును

- జీవితమును నిర్వచించి నూతన అర్ధమును ఇచ్చును.
- జీవితాన్వేషణలో ఏదియు శాశ్వతము కాదని గ్రహించినపుడు నిరీక్షణలేని స్థితులు మార్పుచెందును.

- జీవితములో మార్పుచెంది నూతన దర్శనము, నూతన దిశ, నూతన శక్తి మరియు నూతన బలము పై దృష్టీకరణ.
- దేవుని గూర్చి తెలిసికొనుట ద్వారా శక్తిని పొంది అంతరంగములో రూపాంతరము చెందుట.
- జీవితమందు అత్యున్నత విలువలు కలిగియుండుట
- జీవిత మందలి సాధ్యములను, పరిమితులను గ్రహించుట
- ఎల్లలు విస్తరించి ఉన్నత మార్గములు అన్వేషించుట
- నష్టమును అపజయముగా భావింపకుండుట

**తుది అభిప్రాయము:-**

మనము క్రీస్తునందు నిరీక్షణగలవారమైన యెడల పరాజయమును చవిచూడని వ్యక్తులమై క్రీస్తువారమైయుందుము. జీవించుటకు కావలసిన శక్తిని దేవుని నుండి పొందినవారమై, ఏలాంటి పరిస్థితులలో నైన ఎడతెగని నిరీక్షణ కలిగి యుందుము.మన ప్రభువైన క్రీస్తుయేసునందు, మన విశ్వాసము మరియు నమ్మికయుంచు కారణముగా మనము ఓటమి ఎరుగని వారముగాను,ఇతరులచేత మనం జయింపబడని వారము గాను నిలిచియుందుము. మనమును ఆకాశపక్షులవలె యెగిరిన జీవితం కలిగిన వారమై స్వతంత్రతను, ప్రశాంతతను పొందుదుము.యేసుక్రీస్తును దేవుడుగా కలిగిన మనము ధన్యులమై మన జీవితముల ద్వారా నిదర్శనమైయుందుము.

**ప్రార్థన:-**

పరలోక మందలి మాతండ్రీ, మా కొరకు స్వయముగా శ్రమలలో సయితం వెళ్ళిన మీ కుమారుని నిమిత్తం మీకు వందనములు చెల్లిస్తున్నాము. ఈ లోకమందు తమ జీవితములందు శ్రమలగుండా వెళ్ళుచున్న మీ ప్రజలు నిన్ను చేరువరకు వారికి సహాయుడవై యుండుమని నిన్ను వేడుకొనుచున్నాము. ఎవరెవరైతే శ్రమలలో నిరాశలలో సాగివెళుతున్నారో వారికి మీ సహాయమందించి పరిస్థితులను అధిగమించునట్లు చేయుమని యేసు నామములో ప్రార్థించుచున్నాము తండ్రీ. ఆమేన్.

**9) విజ్ఞాపణ ప్రార్థనలు:-**

మాప్రియ పరలోకపు తండ్రీ, జీవితములో మాకు ఎదురవుతున్న అన్ని పరిస్థితులను అధిగమించునట్లు త్రోవను ఏర్పరచుచున్న మీకు మా వందనములు. దేవా ప్రతి పరిస్థితియు మీ స్వాధీనమందే ఉన్నవియనెడి ధృడసంకల్పము కలిగినవారమై, జీవితంలో క్లిష్టపరిస్థితులలో పయనిస్తున్న వారందరికీ సహాయుడవై యుండుమని నిన్నువేడుకొను చున్నాము. దేవాఅలాంటివారిని సంరక్షించి, కాచి కాపాడి, పోషించుచూ,ఆదరించి దయచూపుమని వేడుచున్నాము.

**ప్రభువా దయతో మా ప్రార్థన ఆలకింపుము**

కరుణ గల మా పరలోకపు తండ్రీ, శ్రమలలో యున్న వారిని ఆదరిస్తూ పరిచర్య చేయు వారందరి కొరకు ప్రార్థించు చున్నాము. తమ బ్రతుకులో కష్టతరమైన శ్రమల గుండా వెళుచున్నవారిని, బలపరచుచూ వారి జీవితములను పునరుద్ధరిస్తూ, త్రోవను విడుతూ, సమృద్ధియైన స్వస్థతలోనికి నడిపిస్తున్న వారందరికీ మీ ప్రత్యేకమైన కృపను దయచేయుమని వేడుకొనుచున్నాము.

**ప్రభువా దయతో మా ప్రార్థన ఆలకించుము**

దేవా నీ ప్రజలందరి క్షేమము కొరకు సమిష్టిగా స్వస్థతాపరిచర్యబృందములో అంకితభావముతో యదార్థముగా వివిధ స్థాయిలలో విశేష సేవలందిస్తున్న ప్రతి వ్యక్తి కొరకు ప్రార్థన చేయుచున్నాము.దేవా ప్రతి విధమైన ఆరోగ్య వృత్తులను నిర్వహించు వారికి తోడైయుండుము.వారు వ్యాధిపీడితులకు అందించు ఆరోగ్య కార్యక్రమములో సరియైనరీతిలో వ్యాధిని నిర్ధారించి,చికిత్సచేయుటలోను,శ్రమలలో, విచారములలోచిక్కుకున్న రోగులను పరామర్శించి,ఆదరించు టలోను తోడ్పడునట్లు దీవించుమని వేడుకొనుచున్నాము.

**ప్రభువా దయతో మా ప్రార్థన ఆలకించుము**

సర్వశక్తి గల దేవా నీ ప్రియకుమారుని యొక్క ప్రేమను వ్యాధిబాధలతో , శ్రమలలో విసిగి వేసారిపోయిన ప్రజలకు చూపిస్తూ, మాదేశ నలుదిశలా వ్యాపించి సేవలందిస్తున్నCMAIలోని అన్ని విభాగములయందుపని చేయుచున్నప్రతి సభ్యుని కొరకు మేము ప్రార్థిస్తున్నాము. స్వస్థతాపరిచర్యలో సమర్థవంతముగాను,యుక్తమైన రీతిగాను పనిచేయుటకు ప్రయాసపడుచున్న వారందరికీ సహాయము చేయుమని వేడుకొనుచున్నాము.

**ప్రభువా దయతో మా ప్రార్థన ఆలకించుము**

దేవా సమృద్ధి అయిన జీవమును పొంది ఆనందించుటలో ప్రజలకుఎదురవుతున్న సమస్యల నుండి వారిని విడిపించుటలో క్రైస్తవ సంఘమునకు తోడ్పడుటలోను, సంఘమునకు స్వస్థతాబాహువుగా వుండి ప్రజలకు నిజ సహాయము అందించుచున్న CMAI కొరకు ప్రార్థించుచున్నాము.దేవా ప్రతి సంఘ ఆరాధనలను మీరు ఆశీర్వదించి, వారు శ్రమలలో యున్నప్రజలకు సేవచేస్తూ వారి జీవిత శ్రేష్ఠత్వమును పెంపొందించుటలో విశిష్ఠత చూపునట్లు సహాయము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాము.

**ప్రభువా దయతో మా ప్రార్థన ఆలకించుము**

( నాయకుడు మరికొన్ని ఇతర ప్రార్థనాంశములను జోడించి పాస్టరుగారి ప్రార్థనతో ముగించవచ్చును)

(కానుక సేకరణ కై) పాట:

( యూఖరిస్టు ఆచరించదలచినట్లయితే, ఆరాధన క్రమము ననుసరించి 'రొట్టెవిరచుట' ప్రభుభోజన సంస్కారమును పాటించి చివరి ప్రార్థన మరియు దీవెనతో ముగించవచ్చును)

*స్వస్థతా ఆదివారమున సేకరించబడు కానుక మొత్తమును క్రింది చిరునామాకు పంపవచ్చును.*
*CMAI ఆఫీసు, ప్లాటు నెం. -2 , ఎ-3 Local shopping Centre , Janakpuri , New Delhi.*
*(డిమాండు డ్రాఫ్టు లేక చెక్కు ద్వారా In Favour of CMAI , New Delhi)*